147) దేసాళం/శహన

ప॥ వాదమేల సారెసారె వడి ముక్తి లేదంటా। వేదాంతశ్రవణము వెట్టిక జేసిరా॥

చ॥ అరయ జీవులకెల్లా నభేదమైతే। గురుడు శిష్యుడు లేడు కూడ దర్థము।
సొరిది నాతుమలోపల సోహంభావనయైతే। నర మునులదేవపూజలు చెల్లవు॥

చ॥ సహజలీలానుభూతి సర్వము మిథ్య యైతే। బహుయుగాదికర్మాల పస లేదు।
మహిలోఓనిజననాలు మరణాలు మాయమైతే। విహితాచారాలు సేయ విధే లేదు।

చ॥ ఘటనబ్రహ్మము నిరాకారమైతే బరియింప। యిటు పురుషసూక్తాదు లివి మరేల।
అటు శ్రీవేంకటేశు దాస్యము లేక బిగిసితే। నటలాడుకొనేడిరాక్షసమత మవును॥